**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**23 ఫిబ్రవరి, 2022.**

**శ్రీయుత వై.యస్.జగన్మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ముఖ్యమంత్రిగారికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం :** **విశాఖ పట్నం జిల్లా నక్కపల్లిమండలం మత్స్యకారుల జీవనోపాధిని, ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న హెటిరో డ్రగ్స్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ....**

**ఆర్యా!**

విశాఖ జిల్లా నక్కపల్లిమండలం రాజయ్యపేట గ్రామం సమీపంలో 2006లో హెటిరో డ్రగ్స్ కంపెనీ ఏర్పాటైంది. దీని వ్యర్థ రసాయనాలను సముద్రంలో కలుపుతుండడం వల్ల మత్స్యసంపద నశించిపోతోందని తీరప్రాంతంలో ఉన్న సుమారు 8 గ్రామాలలోని మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కంపెనీ పెట్టేటప్పుడు 52 డిమాండ్లు నెరవేర్చడానికి ఒప్పుకుని తరువాత వాటిని పట్టించుకోవడం లేదు. సంవత్సరానికి కంపెనీ ఆదాయంలో 2% నిధులు ఆ గ్రామాలకోసం ఖర్చు పెట్టాల్సి ఉన్నా ఖర్చు పెట్టడం లేదు.

సముద్ర జలాలు కలుషితమై మత్స్య సంపద పూర్తిగా నశించిపోవడంతో సంవత్సర కాలం నుండి ఆ వృత్తిపై ఆధారపడిన వారు కుటుంబాలను వదిలి దూర ప్రాంతాలకు వలసలు పోతున్నారు. వ్యర్థ రసాయనాలు సముద్రంలోకి వదులుతుండడంతో అక్కడి ప్రజలు ఎక్కువ మంది క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల బారిన పడుతున్నారు. కాగా కంపెనీ కొత్తగా వ్యర్థాలను సముద్రంలో కలిపేందుకు నిబంధనలకు విరుద్ధంగా మరో పైపులైనును వేస్తున్నది. దీనికి రెవెన్యూ వారి అనుమతులు గాని, కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు గాని లేవు.

ఈ పైపులైను కూడా వేస్తే తమ మనుగడకు కూడా ప్రమాదమని ఈ గ్రామాల ప్రజలు భయపడుతున్నారు. తమ జీవనోపాధిని కోల్పోయినందుకు, ఆరోగ్యాలు దెబ్బతిన్నందున కలిగిన నష్టానికి హెటిరో కంపెనీ తమకు నష్టపరిహారం చెల్లించాలని వారు కోరుతున్నారు. కనుక మీరు జోక్యం చేసుకుని ఈ గ్రామాల ప్రజలు, మత్స్యకారుల సమస్యలను పరిశీలించి హెటిరో కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మత్స్యకారులకు నష్టపరిహారం చెల్లించేలా హెటిరో కంపెనీకి ఉత్తర్వులు జారీ చేయాలి. కొత్త పైపులైను వేయడానికి అనుమతులు నిరాకరించాలని కోరుతున్నాను.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి

**నోట్ : బాధితుల పేర్లు, గ్రామ ప్రజల వినతి పత్రం ఈ లేఖతో జతజేస్తున్నాము.**